పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురాలే

మంథని : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

జూలపల్లి : కరపత్రాలు అందజేస్తున్న రఘువీర్ సింగ్

మంథని, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జడ్పీ చైర్మన్ , బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ అన్నారు. మంథనిలోని రాజా గృహలో నియోజకవర్గ ముఖ్యనాయకులతో ఆదివారం సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపునకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో జరిగిన స్థితిగతులపై ప్రజలకు వివరించాలన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, పూదరి సత్యనారాయణ, శంకేసి రవీందర్, ఝాన్సీభాయి, కాయితీ సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, జక్కుల ముత్తయ్య, నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేయాలి

సుల్తానాబాద్‌రూరల్,మే 5: బీఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఐతరాజ్‌పల్లి, భూపతిపూర్,దుబ్బపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తలతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ చేప్పిన ఆరు గ్యారంటీల అమలును ఇప్పటి వరకు నెరవేర్చలేదని అరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, గర్రెపల్లి విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, నాయకులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, భూమేశ్‌కుమార్, మనోజ్‌గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు ఉన్నారు.

ఎలిగేడు, మే 5: మండలంలోని లోకపేట, ముప్పిరితోట, రాముల-ర్యాకల్‌దేవపల్లి, ఎలిగేడులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆయా గ్రామాల్లో ప్రచారం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కార్మికులను కలిసి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అన్నీ కేసీఆర్ ఇచ్చినవేనని, కొత్తగా వాళ్లు చేసిందేమీలేదని విమరర్శవంచారు. అనంరం హమాలీలకు మజ్జిగ పాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, తానిపర్తి మోహన్‌రావు, మాజీ సర్పంచ్‌లు విజేందర్‌రెడ్డి, ఐలయ్య, దేవరనేని ప్రభావతి, కొత్తిరెడ్డి కమలాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాజకొమురయ్య, అనిల్, నాయకులు సమ్మయ్య, ప్రవీణ్, హమాలీ కూలీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, మే 5: బీఆర్ఎస్ కారుగర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుర్కల మద్దికుంట, అప్పన్నపేట, బొంపల్లి గ్రామాల్లో ఆదివారం ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సమావేశాల్లో పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, మే 5 : పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాచాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, కార్యకర్తలు ఓటర్లను కలిసి కరపత్రాలు అందజేశారు. ఇక్కడ కుమ్మరికుంట ఎంపీటీసీలు తమ్మడవేని మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, నాయకులు నారగోని శంకరయ్య, అడప లక్ష్మణ్, తోటపల్లి సతీశ్, దేవనందుల కిషన్, గోల్లె తిరుపతి, వడ్లూరి శ్రీనివాస్, అట్ల ఐలయ్య, దాడి చిన్న కొమురయ్య, గోల్లె మల్లేశం పాల్గొన్నారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం,మే5: పెద్దపల్లి పార్లమెంట్ పార్టి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా రామయ్యపల్లిలో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు,హమాలీలను కలిసి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈశ్వర్ 20 యేండ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను వారికి పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓట్లేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మూల మల్లేశం, మార్క బాలయ్య, కాలువ నర్సింగం,వేల్పుల దామోదర్, కొమ్మ సతీశ్ కుమార్, కొమ్మ శ్రీధర్, మండల మహేశ్, కొమ్మ మధుకర్,మార్క రమేశ్, మార్క సదానందం, ఏగుర్ల హనుమంతు తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మారం: రామయ్యపల్లిలో రైతులు,హమాలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌కు మాదిగల మద్దతు

గోదావరిఖని,మే 5: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్‌లో ఆదివారం ప్రచారం చేశారు. వ్యాపారులు, చౌరస్తా సమీపంలోని చర్మకారుల నాయకుల సంఘం సభ్యులను ఓట్లు అభ్యర్థించారు. వారు స్పందిస్తూ రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాల్లో ఎక్కడ కూడా మాదిగలకు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందని వారు మండిపడ్డారు. ఎస్సీల వర్గీకరణకు వెంకటస్వామి కుటుంబం అడ్డుపడుతూ మాదిగ జాతికి తీరని అన్యాయం చేసిందన్నారు. ఆ కుటుంబాన్ని ఓడించడమే మాదిగల లక్ష్యమని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలపై అవగాహన ఉన్న కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు చిలక ప్రసాద్, కనుకుంట్ల రమేశ్, సంపత్, వేణు, రవి బాబు, యుగంధర్, స్వామి, పోచం, దామోదర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటువేసిన ఏసీపీ, సీఐ, ఎస్ఐలు

ఓటు హక్కు వినియోగించుకున్న పోలీస్ అధికారులు

జ్యోతినగర్, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఎన్టీపీసీ టీటీఏస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, రామగుండం సర్కిల్ పోలీస్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో రామగుండం పోలీసు సర్కిల్ సీఐ జీ అజయ్ బాబు, ఎన్టీపీసీ, రామగుండం, అంతర్గాం ఎస్ఐలు టీ ఉదయ్‌కిరణ్, ఎస్ సతీశ్, బీ వెంకటస్వామి ఉన్నారు.

కోల్‌సిటీ : వేదికపై పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' కలయిక

కోల్‌సిటీ, మే 5: శ్రీవాణి విద్యానికేతన్‌లో 1995-2002లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అంతా కలుసుకొని తరగతి గదిలో నాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అప్పుడు చదువు చెప్పిన కరస్పాండెంట్ లక్ష్మణ్‌కుమార్‌ను సన్మానించారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు రేణుక, తిరుపతి, శ్రీనివాస్, మల్లేశ్, పూర్వ విద్యార్థులు సౌజన్య,రాజ్‌కుమార్, శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

కొలనూర్‌లో..

ఓదెల, మే 5: కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2000-2001 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ప్రస్తుత వారి స్థితిగతులను వివరిస్తూ యోగ, క్షేమాలు తెలుసుకున్నారు. డీజే సౌండ్స్ పెట్టుకుని ఆట, పాటలతో ఉల్లాసంగా ఉత్సహంగా గడిపారు. చిన్ననాడు బడిలో గడిపిన అనుభవాలు, ఉపాధ్యాయులు బోధించిన తీరును నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంగ రఘు, లక్ష్మి, మాధవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: 2000-01 పూర్వ విద్యార్థులు

ఆకుల స్వామికి కేసీఆర్ అభినందన

పెద్దపల్లి టౌన్, మే 5: పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన తెలంగాణ తొలి సీఎం అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రాచారంలో పాల్గొన్నాడనికి వచ్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను శనివారం రాత్రి పెద్దపల్లి ఆకుల స్వామి వివేక్‌పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. జై సింగరేణి గుర్తుగల జ్ఞాపికను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ వివేక్‌తో మాట్లాడుతూ పెద్దపల్లి ఏంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మోజార్టీతో గెలిపించాలని ఆదేశించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువత ఏంపీ గెలుపులో క్రీయాశీలకంగా పనిచేయాలని తెలియజేశారని ఆకుల స్వామి వివేక్‌పటేల్ తెలిపారు. జై సింగరేణి జ్ఞాపిక అందజేయడం పట్ల వివేక్‌ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని వినతి

రామగిరి, మే 5: సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-2లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని డీజీఎంకు వినతి పత్రం అందజేసినట్లు ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న తెలిపారు. కార్మికులకు టెండర్ వచ్చి నాలుగు నెలలు అవుతున్న టెండర్ షెడ్యూల్‌లో రక్షణ పరికరాలు ఇవ్వాలని ఉన్న సంబంధిత కాంట్రాక్టర్ వాటిని కార్మికులకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. 7వ తేదీన వేతనాలు చెల్లించాలని దీనికి ముందు ప్రతి నెల వేతనాలు చిట్టీలు ఇవ్వాలని సర్క్యులర్ ఉండి కూడా వీటిని కూడా సంబంధిత కాంట్రాక్టర్ అమలు చేయడం లేదని, రోజుకు 20 మంది కార్మికులు పని చేయాలని ఒప్పందం ఉన్నదన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఓదెలు, శ్రీనివాస్ తదితరులున్నారు.

మేజిక్ రాజాను జాతీయ పురస్కారంతో సత్కరిస్తున్న నిర్వాహకులు

మేజిక్ రాజాకు సన్మానం

కోల్‌సిటీ, మే 5: గోదావరిఖనికి చెందిన ప్రముఖ కళాకారుడు మేజిక్ రాజాను మంథనిలోని శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ నిర్వహించిన నాలుఓగ వార్షికోత్సవంలో జాతీయ స్థాయి విశిష్ట ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, ఇంద్రజాల, మిమిక్రీ కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నందుకు గానూ సంస్థ నిర్వాహకులు దూడపాక శ్రీధర్, ప్రముఖ కవి విమర్శకులు డా.వైరాగ్యం ప్రభాకర్, ఇతర అతిథులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యకమంలో పురం మంగ, పిట్టల రవిబాబు, వేణుగోపాల్ రావు, శ్రీనివాస్ గుప్తా, మేడగోని రాజమౌళి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

కోల్‌సిటీ, మే 5: గోదావరిఖని ఫైర్ స్టేషన్ ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 98లో గల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, ఆ స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుల మద్దెల దినేశ్ కోరారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లినట్లు తెలిపారు. కొంత కాలంగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొందరు నేతలు ఆ స్థలంపై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. అధికార పార్టీ నేతలు తమ అధికారాన్ని అడ్డు పెట్టుకొని సర్వే నంబర్ 98లో అత్యంత విలువైన ఖాళీ స్థలాని మొత్తం కబ్జా చేసేందుకు అక్కడ నిరుపేదలకు బాత్ రూములు నిర్మిస్తున్నామని చెప్పుకొని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు బాత్ రూములు ఎలా నిర్మిస్తారో విచారణ చేపట్టాలని కోరారు. మండల రెవెన్యూ అధికారులు, రామగుండం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు అధికార పార్టీ నేతలకు భయపడి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. నగరంలో వివిధ అభివృద్ధి పనుల పేరుతో అక్రమ నిర్మాణాలు తొలగిస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మరోవైపు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

కార్యవర్గం

ఎలిగేడు, మే 5: పెద్దపల్లి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా అధ్యక్షునిగా ఎలిగేడు పీఏసీఎస్ సీఈవో కేశెట్టి విక్రం ఎన్నికైనట్లు సంఘం బాధ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా దాసరి ప్రసాద్, గౌరవాధ్యక్షుడిగా గోలి అంజిరెడ్డి, ఉపాధ్యక్షునిగా గీస సురేశ్, కోశాధికారిగా కోలేటి శ్రీనివాస్, సలహాదారునిగా మెట్టు మదన్‌మోహన్, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితునిగా వల్లకొండ రమేశ్, ప్రచారకార్యదర్శిగా ప్రభంజన్, కార్యవర్గ సభ్యులుగా ఏపీ రాజు, కల్వల కిరణ్, రమణ, బోగె అశోక్, కందుల శంకర్ ఎన్నికైనట్లు రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు బొంగోని శంకర్‌గౌడ్ ప్రకటించారు.

ఐదు నిమిషాల్లో ఇంటికి..
అంతలోనే మృత్యు ఒడికి



బాధిత కుటంబాన్ని ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

- వ్యవసాయ పనులకు వెళ్లి వస్తూ ముగ్గురు మహిళా కూలీల దుర్మరణం
- ట్రాక్టర్ బోల్తాపడి ప్రమాదం
- మరో నలుగురికి తీవ్ర గాయాలు
- మృతులందరిదీ ఒకే గ్రామం

బోల్తాపడిన ట్రాక్టర్

మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

సుల్తానాబాద్‌రూరల్, మే 5 : అందరూ కలిసి పక్క గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్లి వస్తున్నారు. మరో ఐదు నిమిషాల్లో ఎవరింటికి వారు చేరేవారు. కానీ, అంతలోనే అనుకోని ప్రమాదం దూసుకొచ్చింది. ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మహిళా కూలీలు మృత్యు ఒడికి చేరడం విషాదం నింపింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చిన్నబొంకూర్ గ్రామానికి చెందిన పలువురు ఆదివారం మక్క చేనులో పనుల కోసం పక్క గ్రామానికి వెళ్లి పనులను ముగించుకుని తిరిగి ట్రాక్టర్‌లో ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో మియ్యాపూర్ శివారులోని కాలువలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో చిన్నబొంకూర్‌కు చెందిన బేతి లక్ష్మి (50), పోచంపల్లి రాజమ్మ(61) అక్కడికి అక్కడే మృతి చెందారు. మల్యాల వైష్ణవి (35)తో పాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి వారికి కరీంనగర్ దవాఖానకు తరలిస్తుండగా మార్గం మధ్యలో వైష్ణవి మృతి చెందింది. మిగతా నలుగురికి వైద్యం అందిస్తున్నారు. డ్రైవర్ వెంకటేశ్‌తో పాటు ఏడుగురు మహిళా కూలీలు ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్నారు. విషయం తెలుసుకున్న సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం సుల్తానాబాద్ ప్రభుత్వ దవఖానకు తరలించారు. కుటుంబ సభ్యులు మృతదేహాలను చూసి కన్నీటి పర్యంతమయ్యారు. పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖాన కు వెళ్లి మృతుల కుటంబ సభ్యులను, క్షత్రగాతులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగితెలుసుకుని ఓదార్చారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, ఎంపీటీసీ ఫకీర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, అరుణ్‌గౌడ్, మనోజ్‌గౌడ్, వహీద్, మనోజ్ పటేల్, భూమేశ్, రజిత, అరుణ,కుమార్‌లతో పాటు తదితరులు ఉన్నారు

బీ థర్మల్ కేంద్రంలో విద్యుత్ పునరుద్ధరణ

జ్యోతినగర్(రామగుండం), మే 5: రామగుడంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం గల రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఆదివారం విద్యుదుత్పత్తి పునరుద్ధరించారు. గత రోజుల క్రితం మిల్స్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంలో విద్యుదుత్పత్తికి విఘాతం ఏర్పడింది. యుద్ధప్రతిపదికన ఇంజినీర్లు, కార్మికులు మరమ్మతు పనులు నిర్వహించగా ప్లాంటులో విద్యుదుత్పత్తి పునరుద్ధరణ జరిగింది. ఈ విద్యుత్ కేంద్రం మధ్యకాలంలోనే 50 ఏళ్ల జీవిత కాలం పూర్తి చేసుకోవడంతో ప్లాంటులో తరుచూ ఉత్పత్తిలో సాంకేతిక సమస్యలు తలెత్తడం, ఉత్పత్తి నిలిచిపోవడం మరమ్మత్తులతో ఉత్పత్తిని పునరుద్ధరిస్తున్నారు.

ఆర్థికసాయం

జూలపల్లి, మే 5 : కాచాపూర్‌లో పేద కుటుంబానికి చెందిన అరికోల్ల లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రూ. 5 వేలు అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, నాయకులు అడప లక్ష్మణ్, నారగోని శంకరయ్య, దేవనందుల కిషన్, దాడి చిన్నకొమురయ్య, తోటపల్లి సతీశ్, గోల్లె మల్లేశం, ఇరుమల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

కమాన్‌పూర్, మే 5: ఓటు హక్కు ప్రాధాన్యతపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పించారు. మండలంలోని గుండారంలో అవగాహన సదస్సు నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనగామ రాజనర్సు, ఇ.పద్మ, వెంకన్న గౌడ్, రాజన్న, మల్లేశ్, శంకర్ గౌడ్, శ్రావణ్, రేణుక, రమ ఉన్నారు.

ఉరేసుకొని సింగరేణి కార్మికుడి ఆత్మహత్య

ఫర్టిలైజర్‌సిటీ, మే 5: పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన సింగరేణి కార్మికుడు బొడ్డుపల్లి నరేశ్(38) ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి ఆర్జీ-1 ఏరియా వానింగ్‌లైన్ లో ఫిట్టర్‌గా పనిచేస్తున్న నరేశ్ కొంతకాలంగా మానసికస్థితి సరిగా లేదు. నాలుగు నెలల నుంచి డ్యూటీకి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. గతంలో ఒకసారి ఆత్మహత్యకు యత్నించాడు. శనివారం రాత్రి ఇంట్లోని టీవి, ఫ్రిడ్జ్, కూలర్, వాషింగ్‌మిషన్‌ను పగులగొట్టి, తన తల్లిని కొట్టి రోడ్డు మీదకు నెట్టేసి ఇంట్లోకి వెళ్లాడు. సిలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి బొడ్డుపల్లి గోవిందమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ధర్మారం,మే5: నెల్లూరు జిల్లా జలదంకి మండల కేంద్రానికి చెందిన కల్లోల వెంకయ్య (40) చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. ఎస్ఐ టీ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..వెంకయ్య 15 రోజుల క్రితం కూలీ పని కోసం భార్య వెంగమ్మతో కలిసి బంజేరుపల్లి గ్రామానికి వచ్చారు. వెంకయ్య శనివారం రాత్రి మద్యం మత్తులో విషపు గుళికలు కలుపుకుని ఆత్మహత్యకు యత్నించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని భార్య గమనించి చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.చికిత్స పొందుతూ ఆదివారం వెంకయ్య మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. భార్య వెంగమ్మ ఫిర్యాదు మేరకు మృతుడి శవానికి పంచనామా పోస్టు మార్టం చేయించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

'ఇది కార్మికుల విజయం'

గోదావరిఖని,మే 5: ఎండ తీవ్రత ఉన్న దృష్ట్యా సింగరేణి కార్మికులకు ఓసీపీ, సీహెచ్ పీల లో షిఫ్ట్ సమయాల్లో మార్పులు చేసి సింగరేణి కార్మికుల ఆరోగ్యం కాపాడా లని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అన్ని ఓసీపీలలో యజమాన్యానికి మెమోరాండం సమర్పిం చారు. సింగరేణి యాజమాన్యంస్పందించి పని వేళల మార్పుకు అంగీకారం తెలిపిందని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.

కనుకులలో చలివేంద్రం ప్రారంభం

సుల్తానాబాద్ రూరల్,మే 5: తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనుకుల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ నాయకుడు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి సత్యనారాయణ, నాయకులు కర్రె కుమార్, కోట కుమార్‌రెడ్డి, కాండురి వాసు, రామచంద్రరెడ్డి, కోతిరెడ్డి రాంరెడ్డి, అంజయ్య, అజయ్, తుమ్మ రాజేశం, సది, శశి, ప్రణయ్‌ల ఉన్నారు.

నిరుపేదలకు అమృత కలశాలు పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, మే 5 : సదాశయ ఫౌండేషన్, సత్యసాయి భక్తులు ఆదివారం అమృత కలశాలు పంపిణీ చేశారు. కాలని, కేకేనగర్, సంతోష్‌నగర్, కమాన్‌పూర్‌లలో పేదలకు బియ్యంతోపాటు 18 నిత్యావసర వస్తువులు 15 కుటుంబాలకు అందజేయడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు నూక రమేశ్ తెలిపారు. ప్రతి నెల మొదటి ఆదివారం నిరుపేదలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానా రామకృష్ణారెడ్డి, చందు, మోహన్, బీ. దేవారెడ్డి, కే. రాజమహేందర్ రెడ్డి, లింగమూర్తి, సాయి, లక్ష్మీనారాయణ, చారీ, శంకరయ్య, రాజు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి హెల్పింగ్ హ్యాండ్స్ సాయం

కమాన్‌పూర్, మే5: మండల కేంద్రానికి చెందిన తోటపల్లి భూమయ్య క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. శస్త్ర చికిత్సలో అతని నాలుకను వైద్యులు పూర్తిగా తొలగించారు. పూర్తి వైద్యం కోసం రూ.2లక్షలు ఖర్చు అవుతుండగా నిరుపేద కుటుంబానికి చెందినవారు హెల్పింగ్ హ్యాండ్స్ సాయం కోరరారు. భూమయ్య వైద్యం కోసం విరాళాలుగా సేకరించిన రూ. 1,06,800 ఆదివారం కమాన్‌పూర్ ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భూమయ్యకు ఆదిఆవారం అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ చేసిన సాయం చాలా పెద్దదని కొనియాడారు. కార్యక్రమంలో కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్, మేడగోని విజయ్, మల్యాల విజయ్, సయ్యద్ జాకీర్, జబ్బర్‌ఖాన్, సరిత, శ్రీనివాస్, వెంకటేశం, చైతన్య, రోహిత్ రావు, రమేశ్, అభిలాష్, శ్రీనివాస్ తదిరతులున్నారు.

సాయం అందిస్తున్న ఎస్ఐ, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI
O.S. NO. 23 of 2024
Between:
Boya Vivekananda (Minor)
Rep by his next friend Boya Mahalaxmi ...Plaintiffs
Vs
The Manager, SBI, Manthani & Another ...Defendants
To,
All Concerned ...Defendant